

# Dr. Jetti Seshareddy Memorial Trust

Regd. No: 241/2012 (Under Indian Trust Act 1982)

W.No. 16-2, Opp. Appolo Hospital, NELLORE - 524 002. (A.P.)

**విజయవాడ,**

**తేదీ : 06 ఆగష్టు, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

ఆర్యా!

**విషయం :** **మాజీ శాసన సభ్యులు జక్కా వెంకయ్య పేరుతో పాఠశాల నిర్మాణానికి నెల్లూరులో స్థలం కేటాయించాలని కోరుతూ...**

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య గారు 29 మే 2018న మరణించారు. వెంకయ్య గారు 70 సంవత్సరాలు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేశారు. నిరాడంబరుడుగానూ, ప్రజా సేవకు అంకితమైన నిస్వార్థపరుడుగానూ, నిజాయితీ గలిగిన ప్రజా ప్రతినిధిగా జిల్లా ప్రజల్లో గౌరవం వున్నది. రెండు పర్యాయాలు నెల్లూరు జిల్లా అల్లూరు శాసన సభ్యుడిగా పనిచేశారు.

ఆయన సంస్మరణ సభ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు మంత్రి శ్రీ సోమిరెడ్డి మరియు పలువురు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు సభలో పాల్గొన్నారు. ఆయన స్మారకార్థం ఏదయినా గుర్తుండేలా చేస్తే మంచిదని సూచించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరానికి సమీపంలో సేవా దృక్పథంతో ఒక పాఠశాలను ప్రారంభించాలని నిర్ణయించాము.

పాఠశాల నిర్మాణానికి నెల్లూరు రూరల్ మండలం కొత్తూరు బిట్-1 పరిధిలో ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తే ప్రజల సహకారంతో స్కూలు నిర్మించదలచాము. మీరు భూమిని కేటాయిస్తారని ఆశిస్తున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
కార్యదర్శి

Makineni Basavapunnaiah Vignana Kendram
# 27-30-4, Akulavari street, Governorpet, VIJAYAWADA - 520 002

Date : ........విజయవాడ,

తేదీ : 06 ఆగష్టు, 2018.

శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

ఆర్యా!

**విషయం : మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం, విజయవాడ మరియు డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం, నెల్లూరు ట్రస్టు భవనాలకు పన్ను రాయితీ కోరుతూ...**

స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు సిద్ధాంత కర్త మాకినేని బసవపున్నయ్యగారి పేరుమీద ట్రస్టు ఏర్పాటు చేసి విజయవాడ నగరంలో విజ్ఞానకేంద్రం నిర్మించబడింది. విద్యా, వైజ్ఞానిక కార్యక్రమాల ద్వారా అభ్యుదయ భావాల వ్యాప్తికోసం ఈ విజ్ఞానకేంద్రం కృషి చేస్తున్నది. విజయవాడ నగరంలోని అతి తక్కువ రెంటల్స్‌తో ప్రజలకు అందుబాటులో సేవలందిస్తున్నది.

నెల్లూరు జిల్లాలో ప్రముఖ ప్రజా వైద్యుడు డా॥ జెట్టి శేషారెడ్డిగారి పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాము. ఈ విజ్ఞానకేంద్రం ఉచిత ఉపాధి శిక్షణ, వైద్య సేవలు, విద్య, వైజ్ఞానిక కార్యక్రమాలకు నిలయంగా వున్నది. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా నామమాత్రపు రెంటల్స్ నిర్వహించబడుతోంది.

పలువురు దాతలు అందించిన సహకారంతో ఈ విజ్ఞానకేంద్రాలు నిర్మించబడ్డాయి. ఈ విజ్ఞానకేంద్రాలు ఎటువంటి లాభాపేక్షతో పనిచేయడం లేదు.

**హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సుందరయ్య విజ్ఞానకేంద్రానికి తమరు మున్సిపల్ పన్ను రాయితీ ఇచ్చి ప్రోత్సహించారు. అదే విధంగా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రానికి, నెల్లూరులోని డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రానికి కూడా పన్ను రాయితీ మంజూరు చేయమని కోరుతున్నాము.**

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
మేనేజింగ్ ట్రస్టీ